## స్త్రీలపట్ల యేసు ఎలా ప్రవర్తించాడు?

**Key Term**

**Redeemer**

**Jesus bought back God's ideal**

ఆయన వారిని ఎంతో విలువైనవారుగాను నమ్మకస్థులైన సహోదరీలుగాను ఎంచుకున్నాడు. దేవుని రాజ్యపరమైన వాస్తవప్రేమతో యూదా సాంప్రదాయానికి భిన్నమైనరీతిలో ఆయన స్త్రీలను ప్రేమిం  చాడు, ఆదరించాడు, గౌరవించాడు. ఆయన రక్తము పాపమును జయించి, ఆయన పునరుత్థానము మరణాన్ని ఓడించింది. పతనమైపోయిన మానవాళి నుండి ఒక **విమోచింపబడిన కుటుంబము** ఉద్భవించింది.

## యేసు ముఖ్యమైన మూలరాయి

**యోహాను 4:42**

యేసు బావివద్ద సమరయ స్త్రీతో మాట్లాడాడు. ఆమెతో వేదాంతమును పంచుకున్నాడు.  ఆయనే మెస్సీయాయని మొదటిసారిగా తన్నుతాను ఆమెకు బయలుపరుచుకున్నాడు. "నేనే" అనే గంభీర స్వరంతో ఆమెను దర్శించాడు. పిమ్మట ఆమె వెంటనే తన గ్రామానికి గొప్ప సువార్తీకురాలుగా మారిపోయింది. ఈ సందర్భములో యేసు అనేక స్త్రీపరమైన జాతిపరమైన పాపపరమైన సాంప్రదాయ పరమైన అడ్డంకులను, పవిత్రమైన ప్రేమతోను దేవునివాక్యముతోను అధికమించాడు.

**లూకా10:38-42**

మరియ యేసు పాదములవద్ద కూర్చుంది. యూదా సాంప్రదాయం స్త్రీలు "తోరా"ను నేర్చుకొనుట నిషేదించింది. మరియ ప్రభువు పాదములయొద్ద కూర్చుండుట శిష్యత్వపుస్థాయిని సూచిస్తున్నది. శిష్యులు తాము నేర్చుకున్నది బోధించాలి. మరియ కూడా బోధకురాలుగా వుండుటకు యేసు పాదములయొద్ద కూర్చుని నేర్చుకొనుట విశేషం!

**లూకా 13:10-17**

సహజంగా సమాజమందిరాలలో స్త్రీలు వెనుకవైపున కూర్చోవాలి. అయితే యేసు ఒక స్త్రీని తన ముందుకు రమ్మని పిలిచాడు. ఆమెవచ్చి స్వస్థపరచబడి "అబ్రహాము కుమార్తెగా" పిలువబడింది. ' 'అబ్రహాము కుమారుడు" అనే పదము వాడుకులో వుండేది కాని "అబ్రహాము కుమార్తె" అని ఎన్నడూ వుపయోగించేవారుకాదు. అయితే యేసు ఈ పదజాలముతో ఆ స్త్రీకున్న గొప్పతన్నాన్ని అర్హతను తెలియచేసాడు.